

ప్రొఫెసర్ ప్రియాంకతో కలిసి పరిశోధన పత్రాలను ప్రదర్శిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

# అపురూపం.. గిరిజన సంస్కృతి సంప్రదాయం

**ఉట్నూరు, న్యూస్‌టుడే :** ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 'గిరిజన వికాసం-సమగ్ర వ్యూహాలు' అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ స్థాయి బహుళ విభాగాల సదస్సు గురువారం ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్‌సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అతిథులుగా దిల్లీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు అనిల్‌కుమార్, రిమ్చెమో, ప్రియాంక, విశ్రాంత బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ మెస్రం మనోహర్ హాజరయ్యారు. ప్రొఫెసర్లు, అధ్యాపకులు గిరిజన భాషలు, ప్రగతి, సాహిత్యం, విద్యా, వైద్యం, సంస్కృతి, సంప్రదాయాలను వివరిస్తూ రాసిన పరిశోధన పత్రాలను ఈ సదస్సులో సమర్పించారు. అనంతరం ప్రొఫెసర్లు మాట్లాడుతూ.. ప్రకృతి ఒడిలో జీవించే ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తి పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం జరగాలన్నారు. సదస్సుకు హాజరుకాని కొందరు ప్రొఫెసర్లు ఆన్‌లైన్‌లో తమ అభిప్రాయాలను వివరించారు.